## మహిమ గల తల్లి మావురాల ఎల్లమ్మ తల్లి

ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల జాతర... కోరిన భక్తుల కొంగుబంగారం మావురాల ఎల్లమ్మ తల్లి



7 లో


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శనివారం | 29 | మార్చి | 2025 | పేజీలు : 8






## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

# వేగవంతం చేయాలి

బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు

ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావద్దు

జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి,

వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 28 ,మేజర్ న్యూస్ సూర్య: పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పని చేయాలని సూచించారు. ఇందిరమ్మ మిగతా 2లో..

## తెలంగాణ ప్రజల కోసమే

# పుట్టిన పార్టీ బీఆర్ఎస్

దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా

చేసిన నాయకుడు కేసీఆర్

ఏప్రిల్ 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో

లక్షలాది మందితో సభ





2 లో





## బకాయిదారులకు

# ఊరట

ఆస్తి పన్ను బకాయిల పై

90 శాతం వడ్డీ మాఫీ

ఈనెల 31 వరకే అవకాశం

8 లో



## తెలంగాణ ప్రజల కోసమే

# పుట్టిన పార్టీ బీఆర్ఎస్

### దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నాయకుడు కేసీఆర్

### ఏప్రిల్ 27న ఎల్కతుర్తి మండల కేంద్రంలో

### లక్షలాది మందితో సభ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మాజీ ఎంపి బోయిని వినోద్ కుమార్ అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బోయిని వినోద్ కుమార్ మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడిత సతీష్ బాబు , చల్లా ధర్మారెడ్డి, నన్నపునేని నరేందర్, తాడికొండ రాజయ్య, నాగుర్ల వెంకటేశ్వర్లు విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు మా ట్లడుతూ ఏప్రిల్ 27 న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేం ద్రంలో లక్షలాది మందితో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో 1200 ఎకరాల్లో సభ నిర్వహించేందుకు స్వచ్ఛం దంగా రైతులు వారి భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చినందుకు వారు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రజల 60 ఏండ్ల కలను సాకారం చేసింది టి ఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. ఒకే ఒక్కడిగా మొదలైన కేసీఆర్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడారని చెప్పారు. త్యాగాలు పోరాటాల ద్వారా తెలంగాణ ను సాధించిన నేత కేసీఆర్ అని తెలిపారు. 25 ఏండ్ల పాటు ప్రజల ఆకాంక్ష ల మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేసిందన్నారు. దేశాన్ని తెలంగాణ వైపు చూసేలా చేసిన నా యకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. స్వరాష్ట్ర ఉద్యమ సమ యంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం అంతా తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజల అభీష్టం మేరకు పని చేశారని చెప్పారు. ఏప్రిల్ 27 న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో లక్షలాది మందితో సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో 25 ఏండ్ల కోసం మార్గనిర్దేశం చేసేందకు సభ నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా లో 25 ఏండ్ల సభ నిర్వహించేందుకు నిర్ణయించిన కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

## చెడ్డి గ్యాంగ్ లతో అప్రమత్తంగా ఉండండి

దామెర:సూర్య(మేజర్ న్యూస్)ఈమధ్యకాలంలో హన్మకొండ పరిసర ప్రాంతాల్లో చెడ్డి గ్యాంగ్ దొంగలు రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళలోకి చొరబడి దొంగతనాలు చేస్తూ హాల్ చల్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.అట్టి విషయంలో ప్రజలు భయపడి ఆందోళనకు గురి కావద్దని ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో నగదు, విలువైన ఆభరణాలు పెట్టకూడదు. ఊర్లకు వెళ్లేవారు ఇంటి ప్రక్కల వారిని గమనించమని చెప్పండి. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే డయల్ 100 గానీ,లేదా ఈ క్రింది నంబర్లకు87126 85226, 8712685225ఫోన్ చేసి సమాచారం అందించగలరని దామెర ఎస్ ఐ కొంక అశోక్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

# వేగవంతం చేయాలి



మొదటి పేజీ తరువాయి..

ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్కే ఇండ్లను కేటాయించాలని , అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తి చేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో, పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కువ గా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని





సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరి నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టి పరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ లో ఆలయ ధర్మకర్త ఏవిఎల్యన్ రావు పూజలు

గణపురం రూరల్ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శుక్రవారం మాస





శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ ధర్మకర్త అట్లూరి వెంకట లక్ష్మి నరసింహారావు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.



## అర్హులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం వర్తింపచేయాలి

గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన లబ్ధిదారులకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం వర్తింపచేయాలని మండల పార్టీ అధ్యక్షులు చొక్కమ్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు పక్కా ఇండ్లు పంపిణీ చేసి, లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ గీసుగొండ మండల శాఖ తరపున సూపర్డెంట్ కమలాకర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కూతురు రాజు,ముల్క ప్రసాద్ ,రాజ్ కుమార్,బాలరాజు, తిరుపతి రెడ్డి, బిక్షపతి, శ్యామ్, సుమంత్, సాంబరాజు,ఎంబాడి రాజశేఖర్,కంబాల రాజు,వెంకన్న,నవీన్, శ్రీకాంత్, ఏలియా,పొగాకు సదానందం, భరత్,అశోక్,అభి,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన ఇద్దరు వాహనదారులకు జైలు

వరంగల్ లీగల్: మార్చి 28 :మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన గాదె శ్రీధర్, ఎల్లండి పవన్ కు 2 రోజుల జైలు శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి ఎస్.ఫాతిమా చిన్నప్ప శుక్రవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధ ,గురువారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించగా,కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను పరకాల సబ్ జైలుకు తరలించారు. అలాగే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలను ఉల్లంఘించి వాహనాలను నడిపిన 18 మంది వాహనదారులకు రూపాయలు 26,600/- జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

## మామూనూర్ ఏయిర్ పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

### కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఒగ్గు రాజు



స్టేషన్ ఘనపూర్, మార్చి 28,మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నమామూనూర్ ఏయిర్ పోర్టుకు తెలంగాణ సాయుధపోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య పేరును పెట్టాలని స్టేషన్ ఘనపూర్ కురుమ సంఘం మండలాధ్యక్షుడు ఒగ్గు రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం రాజు మాట్లాడుతూ కొమురవేల్లి మల్లన్న స్వామి దేవస్థానం అలాగే ఐలోని మల్లన్న స్వామి ఆలయ ఛైర్మెన్ పదవులు కురుమలకే కేటాయించాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో నైజం నవాబుకు వ్యతిరేఖంగా పోరాడి తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య జయంతిని ఏప్రిల్ 3 న రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించాలని పేర్కొన్నారు.అలాగే ఒగ్గు కళా సామ్రాట్ కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ చుక్క సత్తయ్య పేరుమీద ఒగ్గు కళాక్షేత్ర నిర్మాణానికి అవసరమయ్యే మూడు ఎకరాల భూమిని జనగామ జిల్లా కేంద్రంలో కేటాయిస్తూ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా దొడ్డి కొమురయ్య కురుమ భవనాన్ని జిల్లా కేంద్రంలో నిర్మాణంవెంటనే చేయపెట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కురుమలం ఆత్మ గౌరవ భవనానికి భూమి కేటాయింపులో జాప్యం చేయకుండా సంబందిత శాఖ అధికారుల ద్వారా అనుమతులు వెంటనే ఇప్పించాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే నామినేటెడ్ పోస్టులలో కురుమలకు తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు .కురుమల మీద,గొర్ల కాపరులమీద దాడులకు పసులపడుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రాజు కోరారు.

# చలో జోడెన్ ఘాట్



### ఏప్రిల్ 12 నుండి 14 వరకు జరిగే తుడుం దెబ్బ మహా సభలను విజయవంతం చేయాలి

### ఆదివాసీల హక్కులకోసం ఉద్యమించాలి

### తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ - సిద్ధబోయిన లక్ష్మీనారాయణ

### ఆదివాసీ తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు - కొడప రఘు

గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): ఆదివాసీల కోసం అమరత్వం పొందిన 'కొమురంభీం' గడ్డ పైన ఏప్రిల్ 12,13,14 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే తుడుం దెబ్బ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు .శుక్రవారం మండలంలోని జాన్ పాక గ్రామంలో ఆదివాసీ తోటి (బిర్దు గోండు) సేవా సంఘం జిల్లా కార్యాలయంలో తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొడప రఘు అధ్యక్షతన సమావేశం జరిగింది. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యిఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు.అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ సిద్ధబోయిన లక్ష్మి నారాయణ,వరంగల్ జిల్లా తుడుం దెబ్బ కో - కన్వీనర్ సోయం రాజేందర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసీల కోసం అమరత్వా పొందిన 'కొమురంభీం' గడ్డ పైన ఏప్రిల్ 12,13,14 తేదీలలో జరిగే తుడుం దెబ్బ మహా సభలను విజయవంతం చేయాలని,ఆదివాసీ 9 తెగలలో ప్రాతినిధ్యం ఉన్న 'తోటి' సమాజానికి పిలుపునిచ్చారు.తోటి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కొడప రఘు మాట్లాడుతూ ఆదివాసీల కోసం 28 ఏళ్ల నుంచి పోరాటం చేస్తున్న తుడుందెబ్బ ఉద్యమ సమీక్ష భవిష్యత్,ఉద్యమ కార్యాచరణ ప్రకటన ఆదివాసీల అస్తిత్వం, మనుగడ కోసం ఉద్యమించాలని,ఆదివాసీల రాజ్యాంగ హక్కుల అమలు కోసం కదలిరావాలని,రేపటి అస్థిత్వపోరాటం , హక్కులు కాపాడుకునేలా, ఉద్యమ కార్యాచరణ ,ప్రణాళిక కొరకు ఆదివాసీ తోటి సమాజంలో నివి ద్యావంతులు,మేధావులు,యువత పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలోఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ నాయకులు సోయం సాంబయ్య (బి.సి.పి),షెడ్మాకి సదానందం,కొడప మహేష్, సోయం శరత్ బాబు,సదానందం,రవి,కార్తీక్,మహేష్,శివ సాయి,రాహుల్ భీం పాల్గొన్నారు.

## తై బజార్ వేలం పాట మూడు లక్షల నలభై వేలు



ఏటూరునాగారం. మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ లో శుక్రవారం రోజున ఎంపీడీవో రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. వేలం పాటలో వివిధ వ్యాపారులు పాల్గొని వేలం దక్కించుకోవాలని ప్రయత్నాలు చేశారు. చివరకు రెండు లక్షల 50 వేలకు కూరుకు హరికృష్ణ అనే వ్యక్తి గంప చిట్టి ని దక్కించుకున్నారు. గతంలో గంప చిట్టి వేలం ద్వారా ఒక లక్ష 65 వేలకు దక్కగా ఈసారి భారీగా పెరిగింది. అదేవిధంగా వేలం కమేల ద్వారా మరొక వ్యక్తి 90 వేలకు దక్కించుకున్నారు. వేలం ప్రక్రియ గ్రామపంచాయతీ నియమ నిబంధన మీదకు కొనసాగింది. 25 –26 ఆర్థిక సంవత్సరానికి గ్రామపంచాయతీకి 3,40,000 ఆదాయం వచ్చినట్లయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్యలక్ష్మి, ఎంపీ ఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి జిల్లా కలెక్టర్ పై జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు

కాటారం, మార్చి 28, మేజర్ సూర్య న్యూస్: భూపాల్ పల్లి కలెక్టర్ పై జాతీయ ఎస్సీ కమిషన్కు ఫిర్యాదు చేసినట్లు కాటారం గ్రామవాసి రామిల్ల రాజ బాపు తెలిపారు. కాటారం మండల పరిధిలోని గారేపల్లి గ్రామానికి చెందిన రామిళ్ళ మల్లయ్య గతంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ అప్పుల పాలై ఆత్మహత్య చేసుకోగా తన కుమారుడు రామిల్ల రాజబాబు పరిహారం కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన చెక్కులలో అవినీతి పాల్పడ్డారని వారి తండ్రి యొక్క చెక్కు వచ్చిన తర్వాత కూడా లిస్టు నుంచి పేరు తొలగించారని . ఈనెల జరిగిన ప్రజావాణిలో కలెక్టర్కు దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుదారునుపై కలెక్టర్ దురుసుగా ప్రవర్తించి సరైన సమాధానం ఇవ్వకుండా వెళ్ళగొట్టారని బాధితుడు ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. చెక్కుల పంపిణీలో అవినీతి పాల్పడ్డాధికారులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్సీ కమిషన్ డైరెక్టర్ కు వినతిపత్రంల కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, జక్కు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు అల్లం బాల కిషోర్ రెడ్డి

గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య) సహాయం చిన్నపదమే అయిన దానికి పెద్ద మనసు కావాలి నూటికో కోటికో ఒక్కరు ఉంటారు.అలాంటి వారిలో అల్లం బాల కిషోర్ రెడ్డి ఒకరు.ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్నది అక్షరాల నిజం చేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు పొంది,ఎంతో మంది నిరుపేదలకు ఆర్థిక సహాయాలు చేస్తూ అండగా ఉంటూ.. ప్రజా సేవకుడిగా, అందరి అభిమాన నాయకుడుగా,అల్లం బాలకిషోర్ రెడ్డి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.బాలకిషోర్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళితే గీసుగొండ మండలం మనుగొండ గ్రామానికి చెందిన అల్లం జోజీ రెడ్డి-రాణి దంపతుల చిన్న కుమారుడు అల్లం బాలకిషోర్ రెడ్డి తన తల్లి దండ్రులు చూపిన సేవా మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.బాల కిషోర్ సతీమణి అల్లం స్వప్నా దేవి నిరుపేదలకు ఆర్థిక సహాయాలు అందచేస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు.






## విరాళాలు.... ఆర్థిక సహాయాలు... ప్రోత్సాహకాలు..



నియోజకవర్గస్థాయిలో యువతకు, క్రీడాకారులకు,ఎలాంటి టోర్నమెంటు ఏర్పాటుచేసిన తన వంతు ఆర్థిక సహాయం చేస్తూ వారిని ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నారు.యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో వారికి క్రీడా సామగ్రి,టీషర్ట్స్,షూస్ అందించి క్రీడాకారుల్లో,యువతలో చెరగని ముద్ర వేసుకున్నారు. మండలంలో ఇటీవల రాష్ట్రస్థాయి ఖో ఖో టోర్నమెంటు నిర్వహణకు రూ.5 లక్షల భారీ విరాళం అందివ్వడంతో పాటు క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేసి గొప్ప మనసు చాటుకున్నారు.నిరుపేద కుటుంబంలో ఎవరు మరణించిన వారి కుటుంబానికి తన టీం ద్వారా వెంటనే ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తున్నారు. శుభకార్యంలోనూ కానుకలను అందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు.పలు గ్రామాల్లోనూ ఆలయాలకు భారీ విరాళాలు అందచేసి భక్తి భావాన్ని చాటుకున్నారు.









## త్వరలో ట్రస్టు ఏర్పాటు

నియోజకవర్గ స్థాయిలో మరిన్ని సేవలు అందించ డానికి ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలు విస్తృత పరుస్తానని కాంగ్రెస్ నాయకులు,ప్రజా సేవకులు అల్లం బాల కిషోర్ రెడ్డి తెలిపారు.ప్రజలకు, నిరుపేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని,వారికోసం ఎందాకైన వెళ్తానని ఆయన స్పష్టం చేశారు.




## సేవా కార్యక్రమాలు

- గీసుగొండలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో టోర్నమెంట్ కు రూ.5లక్షల విరాళం
- మనుగొండ గ్రామంలో ఆర్చ్ నిర్మాణం, అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహాల ఏర్పాటు.
- ఎలుకుర్తి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు,అదే గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలోని విగ్రహానికి వెండి శఠగోపం బహుకరణ.
- ఊకల్ గ్రామంలో పెద్దమ్మ గుడి చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు.
- మనుగొండ,మరియాపురం గ్రామంలోని చర్చిల ముందు సిసి రోడ్ల నిర్మాణం.
- గీసుకొండ మండలం గంగదేవిపల్లి,దుగ్గొండి మండలం బందంపల్లి,గ్రామాల ముఖద్వారాల నిర్మాణాల ఏర్పాటుకు సహాయం.
- విద్యార్థులకు దుప్పట్లు,బుక్స్,షూస్ పంపిణీ.
- అక్కంపేట గ్రామంలోని సమ్మక్క సార్లమ్మ గద్దెవద్ద భారీ స్టీల్ కెడ్ల ఏర్పాటు.
- నేతాజీ సర్వీస్ టీం కు సహాయం.
- శుభాఅశుభా కార్యక్రమాలకు ఆర్థిక సహాయాలు,కానుకలు అందజేత.
- కొమ్మాల జాతరలో సొంతంగా ప్రభ బండి ఏర్పాటు.

**మండల రాజకీయాల్లో బాల'కీ'షోర్ ..**

మండలంలోని రాజకీయాల్లో తన మార్క్ చూపిస్తూ కొండంత అండతో కాంగ్రెస్ పార్టీలో దూసుకు పోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్దే లక్ష్యంగా తమ అనుచరులు, కాంగ్రెస్ నాయకుల సహకారంతో పనిచేసి సేవలు కొనసాగిస్తానని ఆయన అన్నారు.తనని నమ్ముకున్న వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆయన తెలిపారు.



- నిరుపేదలకు అభయహస్తం
- పేద ప్రజల ఆశాజ్యోతి
- ప్రజా సేవే అతని అజెండా
- ఆలయాలకు విరాళాలు
- క్రీడాకారులకు ప్రోత్సాహకాలు
- నిరుపేదలకు ఆర్థిక సహాయాలు
- నియోజకవర్గ స్థాయిలో అల్లం బాలకిషోర్ రెడ్డి సేవలు
- యువ కిషోరంకు అభినందనల వెల్లువ
- త్వరలో ఏబిఆర్ ట్రస్ట్ తో మరిన్ని సేవలు
- ప్రజా సేవలో అల్లం దంపతులు
- మండల రాజ'కీ'యాల్లో ఏబీఆర్

# ఏప్రిల్ 12న మందకృష్ణ మాదిగకు ఘనసన్మానం



## మాదిగ రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ

స్టేషన్ ఘనపూర్, మార్చి28,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో మాదిగల రాజకీయ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 12న నిర్వహించే భారీ బహిరంగ సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు ఘన సన్మానం ఉంటుందని పార్టీలకతీతంగా మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని జిల్లా స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ మారపాక రవి,ఇల్లందుల సుదర్శన్,మాజీ జడ్పీటిసి గుర్రం యాదగిరి, మాజీ ఎంపిపి రాజరపు యాదగిరి,గబ్బెట బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గండి యాదగిరి,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు తాటికొండ సురేష్ కుమార్లు కోరారు.శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లో చట్టబద్ధత కల్పించబడబోతుందని అన్నారు.ఆయన వికలాంగులకు పింఛన్, ఆరోగ్యశ్రీ కార్డు గురించి పోరాటం చేయడం జరిగిందన్నారు. మాదిగ జాతి రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలంటే ఎస్సీ వర్గీకరణ తప్పనిసరి చేయాలని అలుపెరగని పోరాటం చేసిన మాదిగజాతికి మరో అంబేద్కరుడు మంద కృష్ణమాదిగ అని కొనియాడారు. ఆయన సామాజిక పోరాట నేపథ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఇటీవల మందకృష్ణ మాదిగకు దేశంలోని అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ ప్రకటించి గౌరవించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఏప్రిల్ 12న మాదిగ రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘనంగా సన్మాన సభను నిర్వహిస్తున్నామన్నారు.మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,ఆరూరి రమేష్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ సన్మాన సభకు నియోజకవర్గంలోని 148 గ్రామాల్లోని మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బొడ్డు శాంతి సాగర్, కాంట్రాక్టర్ ఇల్లందుల సుదర్శన్ ,బొడ్డు ప్రభుదాస్, చాడ కుమార్, మాజీ సర్పంచ్ గుండె విమల నర్సయ్య , మాజీ ఎంపిటిసిలు కనకం గణేష్ ,గుర్రం రాజు,పర్శరాములు,శాడ మహేందర్, నాయకులు కొత్తపల్లి భిక్షపతి,జీడీ కొర్నేల్, సింగపురం నాగయ్య,డాక్టర్ కొంగరి కుమార్,గడ్డమీది వెంకటస్వామి, నియోజకవర్గ యువ నాయకులు మారేపల్లి ప్రసాద్, అనంతపురం కమలేష్, గుండె మల్లేష్, చింత శ్రీను, మాతంగి దేవయ్య, గుర్రం శీను,మారపాక రాములు ,మారపాక శీను తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళ్తాం

### గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు

### వరంగల్ ప్రెస్ క్లబ్ సాధన కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులతో చర్చించిన తూర్పు జర్నలిస్టు నాయకులు

వరంగల్ టౌన్, మార్చి 28 ,మేజర్ న్యూస్ సూర్య :వరంగల్ కు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు అంశంలో తూర్పు జర్నలిస్టుల ఆకాంక్షల మేరకు ముందుకెళ్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. తూర్పు జర్నలిస్టు నేతలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులతో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం సమావేశమయ్యారు. వరంగల్ ప్రత్యేక జిల్లాగా ఏర్పడి నందున తమకు ప్రత్యేక ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకోవడం తప్పని సరైందని వరంగల్ తూర్పు జర్నలిస్టులు తమ అభిప్రాయాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ బాధ్యులకు తెలియజేశారు. వరంగల్లో క్లబ్ ఏర్పాటుకు సహకరించాలని, ఫర్నిచర్తో సహా కొంత ఆర్థిక సహాయం కూడా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రెస్ క్లబ్ పూర్వ బాధ్యులు, వివిధ యూనియన్ల నేతలతో చర్చించి ముందుకెళ్తామని ఈ సందర్భంగా వారికి గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు



సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, వరంగల్ తూర్పు జర్నలిస్టు నేతలు బుదారపు శ్రీనివాస్, సంగోజు రవి, కోరుకొప్పుల నరేందర్, దుర్గాప్రసాద్, తౌటి కామేశ్వర్, విజయ్ కుమార్, విజయ్ రాజ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.





# రక్తదానంతో ప్రాణదాతలుగా నిలవాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్

ములుగు రూరల్, మార్చ్28 ( మేజర్ న్యూస్ సూర్య) : సమాజంలో ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ పిలుపునిచ్చారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, అదనపు కలెక్టర్ ఎం.సంపత్ రావు ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలో శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. తలసేమియా బాధితుల కోసం ఏర్పాటుచేసిన ఈ శిబిరాన్ని గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సిహెచ్.మహేందర్ జీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రవిచందర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. రక్తదానం ద్వారా మరో ప్రాణాన్ని నిలబెట్టవచ్చని, ప్రతీ మూడునెలలకు ఒకసారి రక్తమార్పిడి జరిగితే ఆరోగ్యానికి మంచిదన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ శిబిరంలో 280యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు అధికారులు వెల్లడించారు. రక్తదాతలకు ములుగు లయన్స్ క్లబ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అరటి పండ్లు, మినరల్ వాటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కె.రామకృష్ణ, సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, టీఎన్జీవోస్ అధ్యక్షుడు పూలు రాజు, సెక్రెటరీ చైతన్య, నాయకులు ఏండి.రఫీక్, జవహర్ రెడ్డి, శిరీష, రాజు, దేవరాజ్, శైలజ, దుర్గారావు, జవహర్ రెడ్డి, బాలయ్య, నరసింహ, రాజేశ్వరరావులతోపాటు ఉపాధ్యాయ సంఘాలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సిఆర్పిఎఫ్, 5వబెటాలియన్, సివిల్ పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చల్లా పరామర్శ




ఆత్మకూరు, మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ కోరే రమేష్ తండ్రి సాంబయ్య ఇటీవలే మృతిచెందడంతో శుక్రవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను మాజీ ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అర్హులకు సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలి

### జడ్పీ సీఈవో రాంరెడ్డి

గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అదేవిధంగా పంచాయితి కార్య దర్శులు కృషి చేయాలని వరంగల్ జిల్లా పరిషత్ సీఈవో రాంరెడ్డి అన్నారు. మండలములో పైలెట్ గ్రామంగా ఎంపిక చేసిన కోనాయమాకుల లో ఇండ్ల నిర్మాణాలను మండల అధికారులతో కలసి శుక్రవారం ఆయన పరిశీలించారు.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితి కార్యదర్శులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేస్తే ఉద్యోగులుగా మనం ఆత్మ సంతృప్తిని చేందుతామని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు వంటి కార్యక్రమాల్లో క్షేత్ర స్థాయిలో పంచాయితి కార్యదర్శులు పూర్తిగా వెరిఫికేషన్ చేసిన తరువాతనే సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. కూలీలకు ఉపాధి ని కల్పిస్తేనే గ్రామాల్లో మెటీరియల్ పనులు చేయటానికి అవకాశం వుంటుందన్నారు.రాజీవ్ యువ వికాసం స్కీం కు సంబంధించి గ్రామాల్లో యువతకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే నెల 4వ తారీఖున పరకాల పట్టణం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి జి.కల్పన తెలిపారు. పరకాల నియోజకవర్గం లో ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి 12 వేల మందికి గీసుకొండ మండల పరిధి లోని కాకతీయ మేఘ టెక్స్ టైల్ పార్క్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి శిక్షణా కేంద్రా లను ఏర్పాటు చేశారని, సంవత్సరాలలో యువత స్వయం ఉపాది పొంది ఆర్థికంగాస్థిర పడే విధంగా ఎంఎల్ కృషి చేస్తున్నట్లు తహసిల్దార్ యం.డి రియజుద్దిన్ తెలిపారు.రాజీవ్ యువ వికాసంలో యువతి,యువకులు, దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఓ వి.కృష్ణవేణీ కోరారు.ఈ కార్యక్రమములో హౌసింగ్ పిడి వి.గణపతి,డి ఈ కిషన్, ఎంపీఓ ఆడేపు ప్రభాకర్,ఏపీఎం సురేష్ కుమార్,ఎపిఓ చంద్ర కాంత్,ఈసి,పంచాయితి కార్యదర్శులు హేమలత,శ్రీధర్,శంకర్ రావు,కళ్యాణి,సునిత పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

### తాసిల్దార్ నాగరాజు



కాటారం, మార్చి 28, మేజర్ సూర్య న్యూస్: పేద ప్రజలకు ప్రభుత్వం తరపున అందిస్తున్న రేషన్ బియ్యం ను సక్రమంగా అందించాలని కాటారం తహసిల్దార్ నాగరాజు రేషన్ దుకాణ డీలర్లను ఆదేశించారు. శుక్రవారం జయశంకర్ కాటారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండలంలోని డీలర్ల తో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాల స్థలంలోనే సమయ సూచిక ప్రకారంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అలాగే ప్రతి దుకాణం ముందర దుకాణం పేరు వివరాలను తెలియజేసే వివరాలు నేమ్ బోర్డును విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. బియ్యం పంపిణీలో అవకతవకలు లేకుండా అర్హులైన వారందరికీ సక్రమంగా పంపిణీ జరగాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పీ డీ ఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా డీలర్లు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. డీలర్లు తమ డీలర్స్ షిప్ పత్రాలను పునరుద్ధరించుకోవాలని అన్నారు. దుకాణాల తనిఖీకి వచ్చిన అధికారులకు రేషన్ డీలర్లు రికార్డుల విషయంలో సహకరించాలని తాసిల్దార్ నాగరాజు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మార్క రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, రేషన్ దుకాణ డీలర్లు పాల్గొన్నారు.





# నల్లటి బ్యాడ్జీలతో నిరసనకు పిలుపునిచ్చిన ముస్లింలు

కాటారం, మార్చి 28, మేజర్ సూర్య న్యూస్: వక్ఫ్ సవరణ బిల్లు 2024కి నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం అల్విదా జుమా నాడు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు చేతికి నల్లటి బ్యాండ్లు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్బి) పిలుపు మేరకు కాటారం ముస్లింలు శుక్రవారం మధ్యాహ్నం మస్జిద్ కు నల్లటి ధరించి హాజరయ్యారు. ఈ సందర్భంగా గారేపల్లి మస్జిద్ ప్రెసిడెంట్ షేక్ అమీర్ మాట్లాడుతూ ..ఈ బిల్లు ముస్లింల మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, దర్గాలు, ఖాన్ఖాలు, స్మశానవాటికలు, ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపటకుట్రగా పేర్కొన్నారు. ఈ బిల్లుని వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అని అన్నారు. జుముఅతుల్ విదా ఉన్నందున మసీదుకు వచ్చే సమయంలో ముస్లింలందరూ నల్లటి బ్యాండ్ ధరించి శాంతియుతంగా , మౌనంగా నిరసన తెలపడం జరిగిందన్నారూ. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ,ముస్లిం సోదరులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌తో స్నేహ సంబంధాలు మెరుగు

### వీరగోని రాజ్ కుమార్

### అల్లం బాలకిషోర్ రెడ్డి సహకారంతో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్(సూర్య) ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని వీరగొని రాజ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు అల్లం బాల కిషోర్ రెడ్డి సహకారంతో గీసుకొండ మజీద్ ఈ అక్సా లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో రడం భరత్,పిఎసిఎస్ చైర్మన్ రడం శ్రీధర్,మాజీ సర్పంచ్ కోల కుమార స్వామి,ముస్లిం మత పెద్దలు ఎండి అదిమ్ పాషా,ఎండి చాంద్ పాషా,ఎండి సాధిక్ పాషా,ఎండి తహర్ అలీ,ఎండి షబ్బీర్ పాష,మాజీ సర్పంచ్ దౌడు బాబు,డోలే చిన్ని,పొగాకు బిక్షపతి,దౌడు సునిల్,ఇనుముల ప్రభాకర్,పసుల శివ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే భర్త రఫ్ చేయాలి

### రైతు ఉద్యమాన్ని అణచివేయడంలో

### ఏకమైన ఆమ్ ఆద్మీ పార్టీ,బీజేపీ

### ఎస్ కే యం ఆధ్వర్యంలో

### వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ధర్నా




గీసుగొండ మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య)పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే బర్త్ రఫ్ చేయాలని ఆ రాష్ట్ర గవర్నర్ ను ఎస్ కే యం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.ఈ నెల 19వ తేదీన పంజాబ్ ముఖ్యమంత్రి, భగవంతు సింగ్ మాన్ ప్రభుత్వం పంజాబ్, ఢిల్లీ సరిహద్దుల్లో రైతు సంఘాల నాయకులపై లాఠీచార్జి చేసి వారిని అరెస్టు చేయడానికి ఖండిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో రైతు సంఘాల నాయకులు నల్ల జెండాతో ధర్నా చేశారు.కేంద్ర ప్రభుత్వానికి పంజాబ్ రాష్ట్ర ,రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గతంలో జాతీయ రైతు సంఘాల నాయకులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి బృందంతో మాట్లాడి వస్తున్న క్రమంలో రైతు సంఘాల నాయకులైన జగ్జిత్ సింగ్ దలేవాల్ మరియు శ్రవణ్ సింగ్ పాంతర్ లతో సహా 400 మంది రైతు నాయకులు కార్యకర్తలను అరెస్టు చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారు.గత 13 నెలలుగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కనౌరి,శంభు జాతీయ రహదారులపై నిరవధికంగా ఆందోళన చేస్తున్న రైతు నాయకుల రైతుల టెంట్లను పీకి వేసి వేదికలను బుల్డోజర్లతో కూల్చివేసి వారి వంట సామాగ్రిని నాశనం చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలకు కనీస మద్దతు ధర హక్కు చట్టం చేయాలని, రైతులకు రుణమాఫీ తప్పనిసరిగా చేయాలని, బడా కార్పొరేట్ల బహుళ జాతి సంస్థల సామ్రాజ్యవాదుల దోపిడీకి అనుకూలంగా ఉండే నూతన వ్యవసాయ జాతీయ ముసాయిదా బిల్లును ఉపసంహరించుకోవాలని,ఎఫ్ సి ఐ,సీసీఐ,నా ఫేడ్ సంస్థల ఎత్తివేసే ప్రయత్నాలను ఆపివేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు రాచర్ల బాలరాజు, సోమిడి శ్రీనివాస్,ఎండి ఇస్మాయిల్, ఇంద్రసేన,సుధమల్ల భాస్కర్,అయిత నగేష్,హంసల్ రెడ్డి,మైదంపాని బి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిమ గల తల్లి మావురాల ఎల్లమ్మ తల్లి

### ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల జాతర

### కోరిన భక్తుల కొంగుబంగారం మావురాల ఎల్లమ్మ తల్లి

టేకుమట్ల మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో మహిమ గళ్ళ తల్లి మావురాల ఎల్లమ్మ బోనాలు పట్నాల జాతర ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఉగాది సందర్భంగా నిర్వహించే మావురాల ఎల్లమ్మ జాతరలో శుక్రవారం ఉదయం మావురాల ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం సమర్పణ, తర్వాత పట్నం వేసి బోనాలతో భక్త జనులందరూ మొక్కలు చెల్లించుకుంటారు . ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల ప్రజలందరూ రాఘవ రెడ్డి పేట గ్రామంలోని మావురాల ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి, తనదైన శైలిలో వారి మ్రొక్కులను తీర్చాలి తల్లి అంటూ బోనాలు, కళ్ళు కావల్లతో, భక్తులందరూ అత్యంత భక్తిశ్రద్ధలతో దేవాలయాన్ని సందర్శించి తమ పాడిపంటలు, పశు సంపద, పిల్లలు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవ రెడ్డి పేట మావురాల ఎల్లమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మహా అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టారని, జాతర సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ, బి ఆర్ ఎస్ పార్టీ, బిజెపి ఆయా పార్టీల నాయకులందరూ మావురాల ఎల్లమ్మ జాతరకు విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ



అభివృద్ధి కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్, రాఘవరెడ్డి పేట మాజీ సర్పంచులు వంగ కుమారస్వామి శ్రీలత, చదువు మధురా మహేందర్ రెడ్డి,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోండ్ర రమేష్, పసరగొండ లక్ష్మణ్, చిలుక మల్లయ్య, తుమ్మేటి సురేందర్ రెడ్డి, గొల్లపల్లి రఘుపతి, గొల్లపల్లి సారయ్య, గొల్లపల్లి రవి, సోమ రమేష్, గ్రామ పుర ప్రముఖులు, యువతీ యువకులు, మేధావులు, ఆయా గ్రామాల భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని మావురాల ఎల్లమ్మ జాతరను విజయవంతం చేశారు.





# ఆధునిక పద్దతుల్లో బోధన

# విద్యార్థుల్లో నూతనోత్సాహం




### - డీఈవో పాణిని

### - ప్రభుత్వ పాఠశాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బోధన ప్రారంభం

ములుగురూరల్ , మార్చ్ 28 (మేజర్ న్యూస్ సూర్య): ప్రస్తుతం ఏఐ ద్వారా ప్రపంచంలో కొత్త ఒరవడి సాగుతోందని, ఆధునిక పద్ధతుల ద్వారా బోధన జరిగితే విద్యార్థుల్లో నూతనోత్సాహం కలుగుతోందని జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అన్నారు. ఏఐతో తొలిమెట్టు లక్ష్యాల సాధన సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ములుగు మండలం పత్తిపల్లి పాఠశాలలో ఆర్టిపీషి యల్ ఇంటిలిజెన్స్ పద్ధతిలో విద్యాబోధనను డీఈవో శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ ప్రభుత్వం సంకల్పం గొప్పదని, నూతన పద్దతులతో బోధన చేయడంతో పోటీతత్వం పెరుగుతుందన్నారు. ఏఐ ల్యాబ్ ను ఉపయోగించుకొని స్వీయ అభ్యసన జరిగేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు సాధించేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ఏఐ బోధనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు



ప్రేమలత, డీఆర్పీ మాతంగి మధు, ఉపాధ్యాయులు గౌరిశెట్టి శివ ప్రసాద్, వైనాల స్వామి, పాడియా రవి, మురళి, శ్రీనివాస్, నరసింహచారి, శివరాం, రజిత, రమణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తాడ్వాయి మండలం బీరెల్లి ప్రాథమిక పాఠశాలలో ఏఐ తరగుతలను సమగ్ర శిక్షా కోఆర్డినేటర్ కాటం మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందకిషోర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మూగ జీవాల పరిరక్షణ అందరి బాధ్యత

### బూర్నపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

### చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం

టేకుమట్ల మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య : ఈ సృష్టిలో మానవులకు ఎంత ప్రాధాన్యత ఉందో మూగజీవాలకు కూడా అంతే ప్రాధాన్యత ఉందని, భూమ్మీద ఉన్న ప్రతి మూగ జీవాలను పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం శుక్రవారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండలంలోని బూర్నపల్లి గ్రామంలో పశు వైద్య అధికారి డాక్టర్ వివేక్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం హాజరై మాట్లాడుతూ పశువులలో ఉన్న ఆయా అరుగ్మతల గురించి సంబంధిత పశు యజమానులకు వివరిస్తూ, వాటి ని సంరక్షించే కోసం ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయిస్తూ, సూదులు మందులు విధిగా వాడాలని, పశువులకు సరియైన పౌష్టికాహారం అందించే పశుగ్రాసాన్ని వినియోగించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ వెంకన్న, పశు వైద్యాధికారి ఎం వివేక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమరుగుల సంపత్, నల్లబెల్లి విజేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్ ప్రకాష్ రెడ్డి, గోపాల మిత్ర మేకల కుమారస్వామి, ఏ రాజేందర్, పశు సంపద సహాయకుడు డి శంకర్, మార్కెట్ కమిటీ సిబ్బంది బొచ్చు రాజు, పడిదల దేవేందర్ రావు, అల్లం సమ్మయ్య, పెరు మాండ్ల మొగిలి, నేరెళ్ల రామకృష్ణ, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.



# బకాయిదారులకు ఊరట

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 28, మేజర్ న్యూస్, బకాయి దారులకు ప్రభుత్వం ఊరట కల్పించింది. ఆస్తి పన్ను బకాయిల పై 90 శాతం వడ్డీ మాఫీ చేయనుంది. కేవలం పది శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. ఈ అవకాశం ఈనెల 31 వరకు ఉంటుంది. దీంతో ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను చెల్లించని మొండి బకాయిదారులకు ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించినట్లేయింది. ఈ నిర్ణ యంతో మున్సిపాలిటీలకు జరిమానా రూపంలో వచ్చే ఆదాయంలో కొంత కోత పడుతున్నా తక్షణం బకాయి సొమ్ము చేతి కందుతుందని అధికారులు అం చనా వేస్తున్నారు. మార్చి 31 నాటికి మొత్తం బకాయిలు వసూలు చేయాలని అధికారులు చూస్తున్నారు. ఈ మేరకు పన్నుల విభాగం సిబ్బది ఆస్తి పన్ను పాత బకాయిల జాబితాను సిద్ధం చేసే పనిలో నిమగ్న మైన్నారు. ఇప్పటికే పెద్ద బకాయిదారుల ఇళ్లకు వెళ్లడం, మిగిలిని వారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్లుతున్నారు. అయితే మార్చి 20024-25 నాటికి ఆస్తి పన్ను మొత్తం బకాయిలు చెల్లిస్తే 90 శాతం వడ్డీ మాఫీ కానుంది. కేవలం పది శాతం వడ్డీ మాత్రమే చెల్లించాలి. ఈ అవకాశం ఈనెల 31 వ తేది వరకు ఉంటుంది. గతేడాది ఈ అవకాశం కల్పించిన ప్రభుత్వం తాజాగా మారోసారి వడ్డీ మాఫీ ప్రకటించింది. మున్సిపాలి టీలలో ఆస్తి పన్ను వసూళ్లు చాలా వరకు మందగించాయి. పలు రాయితీలు ఇచ్చినప్పటికి ఆశించిన స్థాయిలో పన్నులు వసూళ్లు చాలా వరకు మందగించాయి. పలు రాయితీలు ఇచ్చినప్పటికి ఆశించిన స్థాయిలో పన్నులు వసూళ్లు కాలేదు. దీంతో పాత బకాయిలు వసూలు చేసేందుకు రాష్ట్ర మున్సిపల్ శాఖ వన్ టైం స్కీం అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వన్ టైం స్కీం ద్వారా పాత బకాయిలు వసూలు చేసేందుకు మున్సిపల్ అధికారులు సిద్దమవుతున్నారు. చెల్లింపులు జరిగితే ఆయా శాఖలకు భారం తగ్గే అవకాశం ఉంది.




ఈనెల 31 వరకే అవకాశం...

మున్సిపల్ పరిధిలో ఆస్తి పన్ను ఏటా రెండు ఆర్ధ వార్షికాల్లో చెల్లించ వచ్చు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ , ఆక్టోబరు నుంచి మార్చి వరకు చెల్లించాల్సిన పన్నును ఏడాది కోసారి చెల్లించడం పరిపాటిగా మారింది. అయితే మొండి బకాయిల వసూలుకు మున్సిపాలిటీ ఖజానాను బలో పేతం చేసుందకు ప్రభుత్వం మరో అవకాశాన్ని కల్పించింది. గతేడాది వరకు ఉన్న పన్ను బకాయిని ఏక మొత్తం లో చెల్లించే వారికి బకాయి లపై విధించే వడ్డీ జరిమానా లో 90 శాతం రాయితీ ఇవ్వనున్నారు. కేవలం పది శాతం చెల్లిస్తే చాలని, ఈ అవకాశం ఈ నెల చివరి వరకు ఉందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఒక వేళ ఇప్పటికే పన్ను బకాయిలను పూర్తి వడ్డితో పాటు కలిపి చెల్లించి ఉంటే అలాంటి వారికి రాబోవు పన్ను చెల్లింపులో వడ్డీ రాయితీ వర్తింప చేయనున్నారు.

# మాదక ద్రవ్యాల పై కఠిన చర్యలు తీసుకోవాలి



### మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలి

### నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సిహెచ్ రూపేష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా , వినియోగాన్ని అరి కట్టడానికి కఠిన చర్యలు తీసుకోవాలని నార్కోటిక్ బ్యూరో ఎస్పీ సిహెచ్. రూపేష్ అన్నారు. శుక్రవా రం నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పో లీ స్ స్టేషన్ సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణా, వాడకాన్ని పూర్తిగా నిరోధించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం ఉక్కు పాదంతో చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ క్రమంలో నార్కో టిక్స్ బ్యూరో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల ముప్పు నుండి రక్షించేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో డిఎస్పి బి. రవీందర్, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్సులు పాల్గొన్నారు.





## గాంధీనగర్ లో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాల సమర్పణ



గణపురం రూరల్ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని గాంధీనగర్ గ్రామౌ లో శుక్రవారం ఘనంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ నిర్వహించారు. గ్రామస్తులు సాంప్రదాయబద్ధంగా డప్పు చప్పుళ్లతో బోనం, దీపాధూప, నైవేద్యలతో, చీర సారేలను భక్తి శ్రద్దలతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధం మమతా సుధాకర్, భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ యాదవల కుల పెద్దమనిషి పెంట చిరంజీవి, యాదవ సంఘం ఉపాధ్యక్షులు బీనవేన రాజు, యాదవ కుల సారె గొల్ల అప్పాల శ్రీనివాస్, యాదవ కుల మండల ఉపాధ్యక్షులు మాదం పవన్, గ్రామ పెద్దలు చంద్రగిరి శ్రీనివాస్, శ్రీ పెల్లి రవీందర్, రెపాక వెంకన్న, ఇౌజాపెల్లి ప్రవీణ్, శ్యామల తిరుపతి రెడ్డి ,మామిడి రమేష్, జంగా రాములు, బినవేనా రామకృష్ణ, మాదం దినేష్, జంగా రవి, భరత్, పెంట రాజు, శరత్, బొచ్చు ప్రమోద్, తిరుపతి, పైడిపెల్లి సుమన్,పెంట సదయ్య,లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్సార్ ఫౌండేషన్



రాయపర్తి,మార్చి 28(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణకాంత్ చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు రిజర్వాయర్ కాలువలో పడి మృతిచెందగా అతని భౌతిక కాయానికి బిఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ కాంత్ దహన సంస్కారాలకు 15,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని పౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేత కుల రంగారెడ్డి ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డిమాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, మాజీ కోఆప్షన్ అష్రఫ్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము యాదవ్,చందు సతీష్, కిషోర్, పూస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం

**తెలంగాణలో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బిజెపి**

**అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఆరోపణలకు వాడుకున్నకాంగ్రెస్, బీఆర్ఎస్**

**చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీసిన బిజెపి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు**

**అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యల్ని ప్రస్తావించని భూపాలపల్లి ఎమ్మెల్యే**

**తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి**



గణపురం,రూరల్ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని తెలంగాణ బిజెపి అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి సత్యపాల్ అన్నారు. శుక్రవారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బుధవారం నిర్వహించిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడానికి సమయం సరిపోతుందన్నారు. రాష్ట్రంలో తాగు సాగు నీరందక రైతాంగం ఇబ్బంది పడుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు చట్టసభల్లో ప్రభుత్వాన్ని నిలదీశారని ఆమె అన్నారు. రాష్ట్రంలో విద్యారంగం నిర్వీర్యమైందని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కీర్తి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో విఫలమైందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేయడం తిరిగి కాంగ్రెస్ బిఆర్ఎస్ పై ఆరోపణలు చేయడం జరిగిందే తప్ప ప్రజా సమస్యలను ప్రస్తావించడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని అన్నారు. చట్టసభల సమయం వృధా అవ్వడం తప్ప ప్రజా సమస్యలపై చర్చించిన పాపాన పోలేదన్నారు. అదేవిధంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడంలో విఫలమయ్యారని మొక్కుబడిగా కొన్ని విషయాలు మాత్రమే అసెంబ్లీలో ప్రస్తావించారని కీర్తి రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా మండలంలోని గాంధీ నగర్ లో ఇండస్ట్రియల్ కార్యులర్ కోసం శిలాఫలకం వేసి సంవత్సరం గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నిశిదర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వినర్ ప్రసాద్ రావు, గణపురం మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు,రేగొండ మండల మాజీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,సోషల్ మీడియా కన్వినర్ దుగ్యల రామ్ చందర్ రావు, నాయకులు మంద మహేష్, ప్రవీణ్, రాజు, విప్లవ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ దీక్షకు సంఘీభావం తెలిపిన ముదిరాజ్ మహాసభ జిల్లా నేతలు



భూపాలపల్లి రూరల్ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలో కార్పొరేట్ స్థాయి సెలూన్ షాప్ మూసివేయాలని కోరుతూ జిల్లా నాయి బ్రాహ్మణ కులస్తులు రెండు రోజులుగా జిల్లా అధ్యక్షులు మొలకనూరి బిక్షపతి ఆధ్వర్యంలో దీక్ష చేపట్టారు. నాయి బ్రాహ్మణ సంఘం పిలుపుమేరకు వారికి మద్దతు తెలుపుతూ ఆకుల సుభాష్ ముదిరాజ్ దీక్షలో పాల్గొన్నారు నాయి బ్రాహ్మణ కులస్తులను ఉద్దేశిస్తూ కులవృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని ఇప్పటికే గ్రామాలలో కులవృత్తులు లేక కనుమరుగవుతున్నాయని ఇప్పటికైనా ఈ కుల వృత్తులను కాపాడుకోకపోతే రాబోయే రోజులలో చాలా దుర్భారమైన జీవితాలు గడపవలసి వస్తుందని అన్నారు. కార్పొరేటు సంస్థలు కులవృత్తులను దూరం చేస్తూ అన్ని వ్యాపారాలలో అగ్రగామిగా రాణిస్తున్నాని సామాన్యులకు ఇది ఒక గడ్డు కాలం లాంటిది ఇప్పటికైనా మనలో మార్పు రాకపోతే చాలా ఇబ్బందులు ఏర్పడతాయని ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు విజయగిరి సమ్మయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ కురిమిళ్ల శ్రీను కొమరయ్య సంపత్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 30న సాయిబాబా దేవాలయం లో ఉగాది వేడుకలు



ఏటూరునాగారం. మార్చి 28మేజర్ న్యూస్ సూర్య:ఉగాది పండుగ ను పురస్కరించుకొని ఈ నెల 30వ తేదిన ఏటూరునాగారం మండల కేంద్రం లోని శ్రీ సాయిబాబా దేవాలయం లో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం నిత్య పూజాలతో ప్రారభం అయి సాయంత్రం పంచాంగ శ్రవణం తో ఉగాది వేడుకలు ముగుస్తాయి అన్నారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని సాయిబాబా మందిరం లో సాయంత్రం 7గంటలకు దేవాలయ అర్చకులు ఎల్లా ప్రగడ భాను ప్రకాష్ శర్మ చే పంచాంగ శ్రవణం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలని కోరారు.ఈ కార్యక్రమం లో బచ్చు సతీష్ కుమార్, చిందుకూరి వెంకటరావు పాల్గొన్నారు.

## మావురాల ఎల్లమ్మ తల్లి దీవెనలతో ప్రజలు చల్లంగా ఉండాలి



**రాఘవ రెడ్డి పేట ఎల్లమ్మ జాతరలో నాయకులతో కలసి ప్రత్యేక పూజలు చేసిన సతీష్ గౌడ్**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



టేకుమట్ల మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో నిత్య పూజలు అందుకుంటున్న మావురాల ఎల్లమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా చల్లగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ శుక్రవారం అన్నారు.టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట మావురాల ఎల్లమ్మ గుడి వద్ద ప్రతి ఏటా ఉగాదికి ముందు జరిగే జాతర కార్యక్రమంలో సతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎంతో శక్తివంతమైన మావురాల ఎల్లమ్మ తల్లి దీవెనలు మండల ప్రజలపై ఉండి పాడిపంటలు,పిల్లపాపలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ మావురాల ఎల్లమ్మ తల్లి జాతరకు ప్రతిఏటా భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కలు చెల్లించుకుంటున్నారని, భక్తులకు తగ్గట్టుగా జాతర నిర్వాహకులు ఏర్పాట్లు చేయడం అభినందనీయం అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని. ఆలయ ప్రాంగణం వద్ద సిసి రోడ్లు నిర్మించి పూర్తిస్థాయిలో సౌకర్యం కల్పించారని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ గుర్తు చేశారు.ఆలయ చైర్మన్ వంగ ప్రభాకర్ నిర్వహకులు సతీష్ గౌడ్ ని నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్,తౌట గట్టయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.గజ్జి రమేష్.మాజీ సర్పంచ్ వంగ శ్రీలత.వంగ కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ బికినేని అనిత సంపత్ రావు .నాయకులు కోరే చందు. భువనగిరి తిరుపతి.వంగ రాంబాబు.సురేందర్ రెడ్డి తుమ్మేటి సురేందర్ రెడ్డి.గాజర్ల విష్ణు.సోషల్ మీడియా మండల ఇన్చార్జి చిలుక రవి.తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం



## జంగా రాఘవరెడ్డి

కాటారం , మార్చి 28, మేజర్ సూర్య న్యూస్: భారత రాజ్యాంగం రక్షణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర సహకార ఆయిల్ సీడ్ ఉత్పత్తిదారుల కార్పొరేషన్ చైర్మన్ మంథని నియోజకవర్గ కోఆర్డినేటర్ జంగా రాఘవరెడ్డి అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జంగా రాఘవరెడ్డి, దుదిల్ల శ్రీనుబాబు హాజరై మహాత్మా గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది త్యాగాధనులు ప్రాణాలు అర్పించి సాధించిన స్వతంత్రాన్ని అంబేద్కర్ పేదల కోసం బలహీన వర్గాల కోసం రచించిన రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని ప్రతి ఒక్క భారతీయ పౌరుడు దీన్ని తీవ్రంగా ఖండించాలన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. రాజ్యాంగం అంబేద్కర్ పై జరుగుతున్న కుట్రలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామానికి తిరిగి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రాజ్యాంగం రక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని



సూచించారు. కార్యక్రమం అనంతరం మొదటిసారిగా ఈ ప్రాంతానికి వచ్చిన జంగా రాఘవరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, డిసిసి ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తొట్ల తిరుపతి యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, చీమల రాజు, కుంభం రమేష్ రెడ్డి, మొగిలి , మంత్రి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

## అదనపు కలెక్టర్ (రెవిన్యూ) సి హెచ్.మహేందర్ జి

ములుగు సూర్య ప్రతినిధి, మార్చ్28 ( మేజర్ న్యూస్ సూర్య) : జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సీహెచ్.మహేందర్ జీ సంబంధిత అదికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు తగ్గించడానికి అవలంబించాల్సిన విధానాలపై ఆర్డీఓ వెంకటేష్, డీఎస్పి రవీందర్ లతో కలసి జిల్లా రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకునే ప్రాంతాలలో ప్రమాదాలు జరగకుండా నివారించడం కోసం పోలీసు, రోడ్లు మరియు భవనాలు, ఎక్సైజ్, ఆర్టీవో, ఆర్టీసీ, తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారి 163పై ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఆ బ్లాక్ స్పాట్స్ వద్ద ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే విషయాలపై సమావేశంలో చర్చించారు. మొదట అధికంగా ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ ప్రాంతాల వద్ద పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు వెళ్లి తనిఖీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై




నివేదిక ఇవ్వాలన్నారు. వేగాన్ని తగ్గించే చర్యలు తీసుకోవాలన్నారు. వేగాన్ని తగ్గించడానికి బారికేట్స్ తో పాటు డంబుల్ స్ట్రిప్స్ పెట్టాలని, సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సాంకేతిక సమస్య వల్ల ఒక ప్రమాదం కూడా జరగవద్దని, అని శాఖలు సమన్వయతో పనిచేసి ప్రాణాలను నిలబెట్టాలని కోరారు. డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ ప్రమాదాలు జరగకుండా పోలీస్ శాఖ ఇతర శాఖలతో సమన్వయంగా పనిచేయడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ముందస్తుగా ఉగాది వేడుకలు



కాటారం, మార్చి 28, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గారేపల్లి లోని అయ్యప్ప కాలనీ లో శుక్రవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలు నిర్వహించారు. ఉదయం 11 గంటలకు అయ్యప్ప వాడలో మహిళలు అందరూ కలిసి ముందస్తుగా ఉగాది పండుగ వేడుకను నిర్వహించుకున్నారు. అందరూ సేకరించిన సామాగ్రిని పడకంటి అంజలి ఇంటి వద్ద నుండి శ్రీ హర్షిత డిగ్రీ కాలేజ్ వరకు తీసుకు వెళ్ళారు. ఉగాది పచ్చడిని తయారు చేసారు. మహిళలంతా భక్తి శ్రద్ధలతో పాటలు పాడి పూజలు నిర్వహించి అనంతరం ఉగాది పచ్చడి , భక్ష్యాలను అందరూ స్వీకరించారు. కాలనీలోని పలువురికి ఉగాది పచ్చడిని, భక్ష్యాలను పంచారు. ఒకరికి ఒకరు ఉగాది శుభకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన పడకంటి అంజలికి పలువురు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పగుడి పురోహితురాలు దండూరి పద్మ, రామగిరి శ్రీదేవి, లక్కాకుల మాధవి, కుంభం రాజేశ్వరి, పడకంటి అంజలి, కవ్వాల కళ, మొగిలి స్వప్న, సాంబ్రాతి స్వప్న, కలికోట కల్పన, నడిపెల్లి సంధ్య, అయించ లహరి, భీమారపు పద్మ, దారం జ్యోతి, కముటాల రాధ, అందె సంధ్య, సంతోషం సంధ్య, తాటి విజయ, శనిగరం సుజాత, మద్ది సుజాత, మద్ది నీరజ, బీరెల్లి పావని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి, కార్యక్రమానికి సహకరించిన మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీను కు, సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమ నిర్వాహకులు పడకంటి అంజలి కృతజ్ఞతలు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడు మృతి



రాయపర్తి,మార్చి28(మేజర్ న్యూస్ సూర్య): చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు యువకుడు మృతి చెందిన సంఘటన రాయపర్తి మండల కేంద్రం లో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పిల్లి కృష్ణ కాంత్(29)ఈనెల 25న చేపల వేటకు వెళ్లాడు. ఎంతకు ఇంటికి తిరిగి రాకపోవడంతో అప్పటినుండి కుటుంబ సభ్యులు కృష్ణ కాంత్ తప్పి పోయాడని భావించి చుట్టూ ప్రక్కల, బంధువుల ఇండ్లలో వెతికారు.శుక్రవారం మండల కేంద్రం శివారులోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు వచ్చే నీటి కాలువలో కృష్ణకాంత్ డెడ్ బాడీ నీటిపై తేలియాడుతూ కనబడగా చుట్టూ ప్రక్కల రైతులు పూజరి సాగర్,కౌటం ఎల్లాస్వామి వెళ్లి చూడగా చేపల పట్టే వల చుట్టుకొని చనిపోయి ఉన్నాడు. దీంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు కృష్ణకాంత్ డెడ్ బాడీ నీ చూసి కన్నీటి పర్యంతమయ్యారు.మృతుని తల్లి పిల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పంచనా చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. కృష్ణ కాంత్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి

# క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

### జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి మార్చి 28 మేజర్ న్యూస్:క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసమని సద్గుణాలను పెంపొందించడమే పండగ ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లీం పెద్దలు, పోలీసు ముస్లీం ఉద్యోగులకు ఎస్పీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం కలయికయే రంజాన్ మాసం అని అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఎస్పీ ఆకాంక్షించారు. స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసమని, సర్వ మతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరా భావం, మానవత్వం పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డీటీఓ సంధాని, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పట్టణ ముస్లీం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# సన్న బియ్యం పంపిణీ సక్రమంగా చేయాలి

### రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో తహశిల్దార్ శ్వేతారావు

### తూకంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

రేగొండ,మార్చి 28,మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం ఉగాది నుండి ప్రజలకు సక్రమంగా పంపిణీ చేయాలని తహశీల్దార్ శ్వేతా రావు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహశిల్దార్ కార్యాలయంలో అన్ని గ్రామాల రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశిల్దార్ శ్వేతా రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఉగాది పండుగని పురస్కరించుకొని ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి అన్ని రేషన్ షాపుల్లో సక్రమంగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం పేదలందరికీ సన్నబియ్యం





ఉచితంగా పంపిణీ చేసి ప్రజల ఆకలి తీర్చేందుకు ఇస్తుందని, ఎట్టి పరిస్థితుల్లో సన్న బియ్యం స్థానంలో దొడ్డు బియ్యం ఇవ్వకూడదని తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యం లో పోషకాలతో కూడిన గుళికలు ఉంటాయని అవి ప్లాస్టిక్ బియ్యం కావని ప్రజలకి డీలర్లు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే డీలర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలపెట్టకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని, సమయపాలన పాటించి ప్రజలకు సహకరించాలన్నారు. సన్న బియ్యం పంపిణీ లో డీలర్లు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా తూకంలో డీలర్లు అవకతవకలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశిల్దార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ తో పాటు డిప్యూటీ తహశిల్దార్ మహమ్మద్ రజాక్, ఆర్ఐ భరత్ రెడ్డి మండలానికి చెందిన గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

# జమా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చిన బి.ఆర్.ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షులు కాకుల మరి లక్ష్మీనరసింహారావు

ఏటూరునాగారం. మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జమా మసీద్ లో రంజాన్ పర్వదిన సందర్భంగాశుక్రవారం రోజున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి. లక్ష్మీనరసింహారావుఇఫ్తార్ విందు కార్యక్రమంలో లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతూ. ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య స్నేహభావం పెంపొందించడానికి తోడ్పడతాయని . అల్లా దయతో అందరూ సుఖశాంతులతో, సహోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు.ప్రజలంతా సోదరభావంతో మెలగాలని





వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, తుమ్మ మల్లారెడ్డి, ఎండి వలీబాబా, మాజీ ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఎస్.కె అజ్మత్ ఖాన్, ఎజజు, దన్నపునేని కిరణ్, నూతి కృష్ణమూర్తి, కుమ్మరి చంద్రబాబు, కావేరి చిన్ని కృష్ణ, జాడి బోజారావు, గండేపల్లి నర్సయ్య, అంతటి నాగరాజు, మందపల్లి చంద్రం, పర్వతాల ఎల్లయ్య, దడిగల లక్ష్మణ్, బూర వెంకన్న, కొండాయి చిన్ని, ఖలీల్, చిప్ప నాగరాజు, వావిలాల రామ్ నర్సయ్య, శ్రీరాములు, మైమత్, మత గురువులు తదితరులు పాల్గొన్నారు.







## ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొందుతుంది

### నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

రాయపర్తి, మార్చి 28(మేజర్ న్యూస్ సూర్య): ఇఫ్తార్ విందులతో సోదర భావం పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి అన్నారు.రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని మస్జీద్- ఏ-నూర్ మసీద్ సదర్ సాబ్ మహమ్మద్ హుస్సేన్, మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నంగునూరి అశోక్ లు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పాల్గొని ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా





ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ మత సమర్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు.పవిత్ర రంజాన్ మాసంలో చిన్నపిల్లలకు మొదలుకొని పెద్దవారు దాకా కటోర నియమాలతో ఉపవాస దీక్షలు చేపట్టడం గొప్ప విషయం అన్నారు.రంజాన్ పండుగ ముస్లిం కుటుంబాలలో సంతోషాలు నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టిపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జా హమ్యా నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాజీ రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి బొమ్మర కళ్యాణ్,ఎండీ అఫ్రోజ్,మాచర్ల ప్రభాకర్, కాంచనపల్లి వణిజరాణి మందాటి సుదర్శన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య



రేగొండ,మార్చి 28,మేజర్ న్యూస్ (సూర్య) : ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని తిరుమల గిరి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన పోలేవైన సంగీత్ (25) అనే యువకుడు శుక్రవారం ఉదయం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంగీత్ కొంతకాలంగా హైదరాబాద్ లో ఉంటూ కార్ డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఇంటికొచ్చిన సంగీత్ తనకు కారు కొనివ్వాలని తండ్రి విజేందర్ ని అడగగా తన వద్ద కారు కొనడానికి సరిపడా డబ్బులు లేవని తెలిపాడు. దీంతో సంగీత్ మనస్థాపానికి గురై జీవితం మీద విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. సంగీత్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.

# ఇనుగుర్తి మస్జిద్-ఏ-అక్స నూతన కమిటీ ఎన్నిక



ఇనుగుర్తి, మార్చి 28, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని మస్జిద్-ఏ-అక్స నూతన కమిటీని ముస్లిం సోదరులు గురువారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. పాత కమిటీ కాలవ్యవధి ముగిసిపోవడంతో షబే ఖదర్ సందర్భంగా తరావీ నమాజ్ అనంతరం ఇనుగుర్తి గ్రామ ముస్లిం సోదరులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సదర్ సహాబ్ గా మహమ్మద్ నబీ, నాయిబ్ సదర్ గా మహమ్మద్ అమీర్, కార్యవర్గ సభ్యులుగా ఖలీల్, షేక్ యాకుబ్ పాషా, జలీల్, సలీం, మహబూబ్ పాషా, హకీమ్, యాకుబ్ పాషా, గౌరవ అధ్యక్షులుగా తాజుద్దీన్ ఖాన్, అమీర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోలిసాబ్ అబ్దుల్ రహమాన్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్



పెద్దవంగర, మార్చ్ 28, (సూర్య న్యూస్)ఉచిత యోగ శిక్షణ తరగతులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవికుమార్ అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో జిల్లా డిపిఎం శ్రవణ్ కుమార్ సూచన మేరకు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో ఆయుష్ మందిర్ నందు ప్రతిరోజు ఉదయం 6-7 గంటల వరకు యోగ ఇన్స్ట్రక్టర్ కేశబోయిన శ్రీనివాస్ ద్వారా ఉచిత యోగ శిక్షణ తరగతులను ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని ఇప్పుడున్న ప్రజా జీవితంలో ప్రతి వ్యక్తికి యోగ కచ్చితంగా చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, యోగ చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితానికి బాటలు వేసుకోవచ్చుని, నిండు జీవితానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ యోగా శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యోగ శిక్షణ కార్యక్రమంలో బొల్లు అరుణ్ కుమార్, గంగాధర్ సతీష్, కేశబోయిన అజయ్, ఎర్రగొర్ల అభినయ్, బొల్లు మధు, తుప్పతూరి సందీప్, గంగూలీ, జోష్, వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్య బలోపేతానికి ఏఐ పాఠాలు

### మోడల్ స్కూళ్ల అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి



భీమదేవరపల్లి, మార్చి 28(మేజర్ న్యూస్ సూర్య):ప్రాథమిక విద్య బలోపేతానికి ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) విద్యా బోధన ఎంతగానో దోహదపడుతుందని మోడల్ స్కూళ్ల అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఏఐ విద్యా బోధన తీరును ఎంఈఓ సునీతరాణి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యసన మరింత ఆకర్షణీయంగా, ఇంట్రాక్టివ్‌గా నిర్వహించడానికి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మెరుగ్గా సహకరిస్తుందన్నారు.ఏఐ ఆధారిత విద్యపై మరింత అవగాహన కల్పించి, వెనుకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు మెరుగైన విద్యను బోధించే విధంగా చూడాలన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుంది



**కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి,**
**అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలి,,**
**ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి,**
**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝూన్సీ రెడ్డి.**



పెద్దవంగర, మార్చి 28,( సూర్య న్యూస్)కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జి హనుమాన్ల ఝూన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దవంగర మండల కేంద్రంలోని సాయి గార్డెన్ లో నిర్వహించిన గ్రామ కోఆర్డినేటర్ల పరిచయ వేదిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఝూన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ప్రతిపక్ష పార్టీలు మాట్లాడుతున్న అసత్య ప్రచారాలను సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తిప్పి కొట్టాలని,ప్రజలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని తెలియజేశారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత కల్పిస్తామని, గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని, పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి లేదా నా దృష్టికి తీసుకుకొచ్చి పరిష్కరించుకోవాలని, గ్రూపు తగాదాలకు స్వస్తి పలకాలని, గ్రూపులతో అవతలి పార్టీ వ్యక్తికి అవకాశాలు కల్పించవద్దని, పార్టీ గీతను అతిక్రమిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, మండల కోఆర్డినేటర్లు విజయ్ పాల్ రెడ్డి గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు పూర్ణచందర్, గోపాల్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ గౌడ్, శ్రీనివాస్ సీతారాం నాయక్,మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామ కోఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాహ్ దీవెనలు అందరిపై ఉండాలి

**- రంజాన్ ముస్లింలకు అత్యంత పవిత్రమైన నెల**
**- భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు**
**- మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్**



మరిపెడ,మార్చి 28,మేజర్ న్యూస్(సూర్య):పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు అత్యంత కాఠోరమైన ఉపవాస దీక్షలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని,అల్లా హ్ దీవెనలు అందరిపై ఉండాలని మహబూబాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ ఆకాంక్షించారు.శుక్రవారం ఆయన మరిపెడ మండలంలోని జామా మజీద్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు అందించే ఇఫ్తార్ దావత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు తాసిల్దార్ సైదులతో కలిసి ఖర్జూర,పండ్లతో ఉపవాసదీక్ష విరమింప చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ముస్లింల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అల్లా చల్లని దీవెనలు అందరిపై ఉండాలని,అన్ని మతాలవారు కలిసిమెలిసి పండుగ వాతావరణం లో ఈ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో అత్యంత పవిత్రంగా ఉంటూ కటోరమైన ఉపవాస దీక్షలు చేస్తానన్నారు.ఈ దీక్షలో చేపట్టి అలా దీవెనల కోసం ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి అల్లా ఎల్లవేళలా తోడుంటారని అన్నారు.వచ్చే ఈద్నూ ముస్లిం సోదరులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జామా మస్జిద్ మౌలానా బది ఉజ్జమ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేదబోయిన ఐలమల్లు, మైనారిటీ నాయకులు అజీజ్, షేక్ అఫ్జల్,మహమ్మద్ అప్సర్,కేకే బ్రదర్స్ ఖలీల్ పాషా,ఖాదర్ పాషా,సర్వర్ పాషా,యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్,మంచు అశోక్, కాంగ్రెస్ పార్టీ మూడు మండలాల ఇన్చార్జి కాలం రవీందర్ రెడ్డి,యువ నాయకులు కుడితి నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు జాటోతు సురేష్,మజీద్ కమిటీ షేక్ యాకుబ్ జానీ, మక్సుదు,సదర్ రజబలి, సత్తార్ పాష,ఆర్ ఐ శరత్ చంద్ర,మున్సిపాలిటీ అధికారుల సిబ్బంది వీరన్న, గుర్రాల రాములు,కాంగ్రెస్ నాయకులు,ముస్లిం సోదరులు,

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

## - దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్






దేవరుప్పుల మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య):వేసవిలో దాహం తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందయమని దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ అన్నారు. శుక్రవారం మరిపడగ స్టేజ్ వద్ద మరిపడ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఎస్ఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన మరిపడగ యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తున్నట్లు చెప్పారు. చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమని వారు అన్నారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మరిపడగ యూత్ అసోషియేషన్ సభ్యులు ఎస్ఐ ని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు సతీష్ అంబదాసు సోమరాజు దిలీప్ సురేష్ శోభన్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు'కు వ్యతిరేకంగా నిరసన



మరిపెడ,మార్చి28,మేజర్ న్యూస్(సూర్య):వక్ఫ్సవరణ బిల్లు'ను వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం లో ఉన్న మస్జిద్-ఏ -రహమానియా లో ముస్లింలు శాంతియుత నిరసన చేపట్టారు. మస్జిద్-ఏ -రహమానియా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఆల్ పార్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ సదర్ సయ్యద్ సర్వర్,యాకుబ్ పాషా, బీఆర్ఎస్ మైనార్టీ నాయకులుసయ్యద్ లతీఫ్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా పార్లమెంట్లో ఒక్కో బిల్లును ప్రవేశపెడుతోందని విమర్శించారు.దేశ వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో ఉన్న వక్ఫ్ బోర్డు భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి వర్ఫ్ బోర్డు బిల్లుకు సవరణలు చేపట్టిందని దుయ్యబట్టారు.తక్షణం బిల్లును ఉపసంహరించుకోకపోతే దేశంలో లౌకికవాదం పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణం వర్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అప్సర్,అహ్మద్,బాసిత్ ఖాన్,జాకీర్ హుస్సేన్, అవేజ్,ఘని,అజ్జు,అమీర్ బాబా,నజీమ్,హసేన్,అంజత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలి





### ఎండాకాలం దృశ్య విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలి

### అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,

గూడూరు మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని దామరవంచ గ్రామం లోని తెలంగాణ గిరిజన ట్రైబల్ వెల్ఫ ర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ బాయ్స్ వసతి గృహాన్ని శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కాగా డైట్ మెనూ పాటించాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టులో అత్యుత్తమ ఫలితాలను సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, రాత్రి సమయాలలో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, ప్రస్తుత ఎండాకాలం దృశ్య కావాల్సిన సౌకర్యాలు కల్పించాలన్నారు, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అన్నారు, వసతి గృహంలో ఏమైనా మైనర్ రిపేర్ ఉంటే వెంటనే సిద్ధం చేసుకోవాలని సూచించారు,ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ వెంట కాలేజీ ప్రిన్సిపల్ హేమంత్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, వీరస్వామి మండల పంచాయతీ విస్తరణ అధికారి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# చర్లపల్లి పాఠశాలను సందర్శించిన ములుగు జిల్లా విద్యార్థులు...








నడి కూడ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య:నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపూర్ పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ట్విన్నింగ్ స్కూల్లో భాగంగా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ ట్వినింగ్ స్కూల్స్ అంటే వివిధ సామాజిక ఆర్థిక నేపథ్యాల నుండి వచ్చిన పాఠశాలల మధ్య భాగస్వామ్యం. ఈ భాగస్వామ్యం ద్వారా పాఠశాలల మధ్య ఉత్తమ అభ్యాసాలు,వనరులను పంచుకునే వాతావరణాన్ని సృష్టించడం దీని లక్ష్యం అని అన్నారు. ములుగు జిల్లా నుంచి రావడం వారి ఉపాధ్యాయ బృందానికి మా పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల పక్షాన విద్యార్థిని విద్యార్థుల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.అదేవిధంగా పాఠశాలకు సందర్శనకు వచ్చిన ప్రధానోపాధ్యాయులు టి. ఓదేలు మాట్లాడుతూ చర్లపల్లి ప్రాథమిక పాఠశాల చాలా బాగుందని, ఇక్కడ ప్రార్థన జరిగే విధానము చాలా బాగుందని, పాఠశాలలోని లైబ్రరీ, వంటగది, తరగతి గదులను, కిచెన్ గార్డెన్ , ఆట స్థలమును, సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని,ఇక్కడ జరిగే వినూత్న బోధనా పద్ధతులను, ప్రత్యక్ష పరోక్ష బోధనా పద్ధతులను ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఇక్కడ అన్ని వసతులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఇక్కడ ఉన్నాయని తెలుసుకుని ట్వినింగ్ స్కూల్లో భాగంగా మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఇక్కడ తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇక్కడి పాఠశాల వాతావరణం చూసి పిల్లలు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో విజ్ఞానాన్ని ఆనందాన్ని సంతోషాన్ని మా పిల్లలు పొందాలని కూడా అన్నారు. స్కూలు ప్రాంగణంలోని అంగన్వాడి సెంటర్ ను కూడా సందర్శించి చాలా బాగుందన్నారు.అనంతరం ఇరు పాఠశాల పిల్లలు సంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ,ఉపాధ్యాయులు కంచరాజు కుమార్, పిఎంశ్రీ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఓదేలు ఉపాధ్యాయులు బి.కమలాకర్ డి.సదయ్య పి.రాకేష్, యం.రేవతి, యస్ .సదానందం, ఐఆర్పి, రమేష్ ,అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మీ, నందిపాటి సంధ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వన్ నేషన్ - వన్ ఎలక్షన్ పై వర్క్ షాప్






హసన్పర్తి, మార్చి28, మేజర్ న్యూస్ (సూర్య).ఒకే దేశం-ఒకే ఎన్నికలు పై భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్క్ షాప్ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరైనారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఒకే దేశం ఒకే ఎన్నిక అనేది చాలా మంచి నిర్ణయం తెలిపారు. ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం వలన ప్రభుత్వానికి ఖర్చు తగ్గుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి,తమిళనాడు సీఎం స్టాలిన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దన్నారు. కేవలం రాజకీయాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని వారు అన్నారు. ప్రతి మండల్, డివిజన్, బూత్ స్థాయిలో ప్రచారం విస్తృతంగా చేసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ఈ ఎన్నికల ఉపయోగాలను వివరించవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ దాసరి రాజు, తాళ్ల శ్యామ్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, మాజీ మండల అధ్యక్షులు గుర్రాల చంద్రమౌళి, బొల్లం రంజిత్, కో కన్వీనర్ రామిశెట్టి అశోక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఐక్యంగా ఉద్యమాలు చేయాలి

### - దొడ్డి కొమురయ్య విగ్రహ దాత తండా ఉపేంద్ర యాదవ్



దంతాలపల్లి మార్చి 28 (సూర్య న్యూస్ ) దంతాలపల్లి:-తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కొరకు దంతాలపల్లి మండలంలోని యాదవులు ఉత్సాహంతో ముందుకు రావడంతో, దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రాష్ట్రంలోని యాదవులందరూ ఐక్య ఉద్యమాలు చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసుకున్న ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షురాలు తండా ఉపేంద్ర యాదవ్ పాల్గొని దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యుల కోరిక మేరకు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో తయారు చేసి ఇస్తానని దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యుల సమక్షంలో తెలిపడం జరిగింది. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తండా ఉపేంద్ర యాదవ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తూ, దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో యాదవులందరినీ కలుపుకొని యాదవుల గొప్పతనాన్ని తెలుపుతూ యాదవ సమాజ అభివృద్ధి కోసం, సామాజికంగా రాజకీయంగా ఎదిగే విధంగా తమ వంతు పోరాటాలు చేస్తామని, అడిగిన వెంటనే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేసి ఇస్తామని చెప్పిన ఉపేంద్ర యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమరయ్య విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు ఉడుగుల ఐలేష్ యాదవ్, ఆవుల సురేష్ యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, గుండాల ఐలయ్య యాదవ్, కొండ వెంకన్న యాదవ్, బెల్లి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యక్రమాలు.








### వరి కోల్ ప్రాథమిక పాఠశాలలో స్కూల్ డే వార్షికోత్సవాలు.

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు.

నడి కూడ మార్చి 28 మేజర్ న్యూస్ సూర్య:ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థుల లోని సృజనాత్మక తను వెలికి తీసేందుకు పీఎం శ్రీ ద్వారా ప్రభుత్వ పాఠశాల లలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నడికూడ మండల విద్యాశాఖఅధికారి.హనుమంతరావు తెలిపారు. శుక్రవారం నడికూడ మండలం వరికోలు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శరత్ గౌడ్ ఆధ్వర్యంలో స్కూల్ డే. పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా హెచ్ ఏం శరత్ గౌడ్ పాఠశాల వార్షిక నివేదికను సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ పాఠశాలల నిర్మాణాత్మక అభివృద్ధితో పాటు బోధన పరమైన పరిజ్ఞానం పెంపొందించేందుకు ప్రభుత్వం పీఎం శ్రీ పథకం ద్వారా ప్రత్యేక నిధులను మంజూరు చేస్తుందన్నారు.విద్యార్థులకు బోధనలో భాగంగా క్షేత్ర సందర్శనలు,ప్రత్యేక్ష అనుభవక పూర్వకమైన భాగస్వామ్యం ,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి లో మౌలిక వసతుల కల్పన తోపాటు విద్యార్థులకు ఆట పాటలు,నృత్యాలు, క్రీడల లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే రూపాయి ఖర్చు లేకుండా ఉత్తమ బోధన చేసేందుకు తమ ఉపాధ్యాయులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థుల తో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి .పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు శరత్ గౌడ్ ను అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమం లో వరికోలు ఉన్నత పాఠశాల పీజీ హెచ్ ఎం జి.విజయ లక్ష్మి, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ మెన్ పోచంపల్లి కవిత,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం





### - బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరిచిన కేంద్రమంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి

### - బిజెపి విధానాలను ఎండగట్టడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ గ్రామాన తిరగాలి

### - ప్రణవ్ బాబు

కమలాపూర్ మార్చ్ 28 మేజర్ న్యూస్ సూర్య :- భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల బిజెపి పార్టీ అవలంబిస్తున్న నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ఏఐసిసి రాష్ట్రీయ రాజ్యాంగ పాదయాత్ర చేపట్టబోతుందని హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు తెలిపారు. శుక్రవారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల స్థాయి సన్నాహక సమావేశానికి హాజరై మాట్లాడారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నుకోబడిన అమిత్ షా రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడిని విమర్శించడం, అవహేళన చేయడం సిగ్గుచేటు అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లేకపోతే ఈ దేశ స్థితిగతులు ఎలా ఉండేవో ఊహించుకోవాలన్నారు. బిజెపి విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 2 తేది నుండి గ్రామ గ్రామాన రాజ్యాంగ పాదయాత్రలు నిర్వహించాలన్నారు. మతం పేరుతో రాజకీయం చేయడం తప్ప దేశం కోసం బిజెపి ఏమి చేయలేదని మండిపడ్డారు. భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశాన్ని ఐక్యం చేసే విధంగా రాహుల్ గాంధీ పాదయాత్ర కృషి చేసిందని కొనియాడారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్, మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, సీనియర్ నాయకులు కెత్తె రవి, నారాయణరెడ్డి, మౌటం కుమారస్వామి, మాట్ల రవీందర్, దారుముల్ల సదానందం, పోడేటి బిక్షపతి, పాక రాజు, రత్నం, యుగేందర్, కృష్ణ, వాసాల శ్రీనివాస్, వంశీధర్ రావు, ప్రభాకర్, బిక్షపతి, కొండ తిరుపతి, కుండ రమేష్, మహేష్, కుక్కల ఓదేలు, రాములు,ప్రభాకర్, ఉపాసి కృష్ణ, అనిల్, సముద్రాల రమేష్, తిరుపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రోహిత్, మొగిలిచర్ల శ్రీనివాస్, తేజ, గాలిబ్ నవీన్, కొండపాక మనీష్, పాక అనిల్, ఆడేపు శ్రీకాంత్, హనుమాన్ ప్రసాద్, మహిళా నాయకురాలు ఆడేపు విజయ, రజిత, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనేకసేవలందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ కి మంత్రి పదవి అందివ్వాలి ఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులు బాలాజీ నాయక్



నెల్లికుదురుమార్చి 28 మేజర్ న్యూస్(సూర్య) అతి ఎక్కువగా గిరిజనులు ఉన్నటువంటి మహబూబాబాద్ జిల్లాలో బడుగు బలహీన వర్గాలకువైద్యసేవలందించి,గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకినికార్సాయన కార్యకర్తగాఅహర్నిశలు కృషి చేసినఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఎల్ హెచ్ పి ఎస్ మోడల్ నాయకులు గుగులోతు బాలాజీ నాయక్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలాజీ నాయక్ మాట్లాడుతూగిరిజన తండాలలో ప్రత్యేక వైద్య శిబిరాలుఏర్పాటుచేసిబడుగు బలహీన గిరిజనబిడ్డలందరికీ సేవలుఅందించారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం గత మూడు దశాబ్దాలుగాఅహర్నిశలుకృషిచేస్తూప్రజల మన్ననలు పొందుతూ,శాసనసభ ఎన్నికలలో 50 వేల మెజారిటీతోశాసనసభ్యులుగా గెలుపొంది(ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలనుప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తున్నారని అన్నారు.ఇన్ని విధాలుగా పార్టీ కోసం కష్టపడుతున్నఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కిమంత్రివర్గవిస్తరణలోస్థానంఇవ్వాలనిప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోఎల్ హెచ్ పి ఎస్ మండల నాయకులుబొజ్జ నాయక్,ఏఎంసి డైరెక్టర్ భాస్కర్ నాయక్,కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులుశ్రీనివాస్ నాయక్,రాజు నాయక్,లింగ్య నాయక్,వెంకన్న,పిఏసిఎస్ డైరెక్టర్ మంగీలాల్,సురేష్ నాయక్,కిషన్ నాయక్,మోహన్ నాయక్,శ్రీను నాయక్,తోరియా,రమేష్,నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్





గూడూరు మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ శుక్రవారం రోజున మండల కేంద్రంలోని మజీద్ లో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపూరి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెసరు శివ, సమ్మక్క కన్నబోయిన వెంకన్న, మునేష్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఆనాడు ఇందిరా గాంధీని ఆదరించింది గిరిజనులే

**- కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడం బంజారాలదే కీలక పాత్ర**

**- రామచంద్రనాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి**

**- జిల్లా యువజన ఉపాధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్**



మరిపెడ,మార్చి 28,మేజర్ న్యూస్(సూర్య):ఆనాడు ఇందిరాగాంధీని ఆదరించింది గిరిజనులే అని,నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కీలక పాత్ర పోషించింది గిరిజనులే అని మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జర్పుల విజయ్ నాయక్ అన్నారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వాన్ని కుల్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలబెట్టడంలో బంజారా సమాజం ఏకపక్షంగా ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఇందిరమ్మ అంటే మాకు రిజర్వేషన్ కల్పించిన తల్లిగా భావిస్తున్నామని అటువంటి ఎంతో గొప్ప చరిత్ర కలిగిన బంజారా జాతి తమ అస్తిత్వానికి కోల్పోయే పరిస్థితికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు బంజారా జాతి నుండి ఏ ఒక్కరికి మంత్రి పదవి ఒక పోవడం అనేది ఎంతో బాధాకరమైన విషయమని ఆయన భావించారు. విద్యావంతుడు స్నేహశీల మధుర సభావి నిరంతరం ప్రజలలో ఉండే నాయకుడు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్ నాయక్ అని అన్నారు.పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేసిన నాయకుడు రామచంద్రనాయక్ అని అన్నారు.ప్రతిపక్షంలో ఉండి నిరంతరం ప్రజలలో ఉంటూ ప్రజల కష్టాలను దగ్గర నుండి చూసిన నాయకుడికి మంత్రి పదవి ఇస్తే ప్రజలు కష్టాలను తీరుస్తాడని,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకునే యువకులు రాజకీయాల్లోకి రావాలని రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్యం ఇస్తున్న నాయకుడు డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కే అని అన్నారు.తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా జాతికి న్యాయం జరగాలంటే జాతి ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు.వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారి అండగా ఉంటూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడికి మంత్రి పదవి ఇచ్చి గిరిజన గౌరవాన్ని కాపాడాలని వారు కోరారు

# సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తున్న గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయుడు





**సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ అందుకున్న ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడిని సన్మానించిన ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ నాయక్**

గూడూరు మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య ) గౌరవ డాక్టరేట్ ను అందుకున్న ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ - వాంకుడోతు గోపీనాథ్ ను ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున సన్మానించారు ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్ మాట్లాడుతూ.. దేశ రాజధాని ఢిల్లీలో హర్యానా రాష్ట్రంలో ఉన్న మ్యాజిక్ అండ్ ఆర్ట్ యూనివర్సిటీ %ఒ% మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డు వారు వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించడం అందులో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఉపాధ్యాయుడు ఒక్కరు మారినా చాలు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత వాంకుడోత్ గోపీనాథ్ కు సామాజిక సేవా మరియు విద్యారంగంలో ఒక గిరిజన ప్రభుత్వ ఉపాధ్యాయుడికి డాక్టరేట్ దక్కడం అభినందనీయమని వారు అన్నారు ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఉంటూ తన వృత్తిని కొనసాగిస్తూ ఒక్కరు మారిన చాలు ఫౌండేషను ఏర్పాటు చేసుకొని తన బాధ్యతగా తన వంతు సామాజిక సేవ చేస్తున్న వాంకుడోత్ గోపీనాథ్ ను గుర్తించి అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ %ఒ% సుప్రీంకోర్టు అడ్వకేట్ డాక్టర్ రామ్ అవతార్ శర్మ గారి చేతుల మీదుగా గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. గోపీనాథ్ స్ఫూర్తిని తీసుకొని గిరిజనులు తమకుతోచిన రీతిలో సేవ కార్య క్రమాలు చేయాలని సేవలాల్ మహారాజ్ చూపించిన మార్గంలో గిరిజనులు ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో. సీనియర్ జర్నలిస్టు భానోతు లక్ష్మణ్ నాయక్ వీరన్న నాయక్ వివేకానంద వెంకన్న నాయక్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# “చెడ్డి గ్యాంగ్” పట్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



భీమదేవరపల్లి, మార్చి 28(మేజర్ న్యూస్ సూర్య):మధ్యప్రదేశ్ కు చెందిన చెడ్డి గ్యాంగ్ మారణాయుధాలతో దాడి చేస్తూ హనుమకొండ జిల్లా వ్యాప్తంగా చోరీలకు పాల్పడుతున్న నేపథ్యంలో భీమదేవరపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్, వంగర ఎస్ఐ లు సాయిబాబు, దివ్య సూచించారు. మండలంలోని ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ ల పరిధిలో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానంగా కనబడితే వెంటనే 100 కు డయల్ చేయాలన్నారు. అర్ధరాత్రి సమయంలో తలుపులు తట్టిన శబ్దం వచ్చిన బయటకు రావద్దని, శివారు ప్రాంతాల్లోని ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ మేరకు చెడ్డి గ్యాంగ్ కు సంబంధించిన ఫోటోలను పోలీసులు విడుదల చేశారు. ప్రజలు ధైర్యంగా ఉండాలని, అనుమానంగా ఎవరు కనిపించిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

### తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి ఎన్నిక

**- రాష్ట్ర కార్యవర్గం లో ఐలేష్ యాదవ్, వెంకన్నకు చోటు**

**-నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు తండ ఉపేంద్ర యాదవ్.**




దంతాలపల్లి మార్చి28(సూర్యన్యూస్ స్థానిక మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకురాలు,రాష్ట్ర అధ్యక్షులు తండా ఉపేంద్ర యాదవ్ హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి యాదవులు ఆర్థికంగా ఎంతో బలంగా ఉన్నప్పటికీ సామాజికంగా రాజకీయంగా అనుకున్న స్థాయిలో అభివృద్ధి కాలేదని, హిందూమతంలోని భగవద్గీతను ప్రపంచానికి పరిచయం చేసిన శ్రీకృష్ణుని వంశానికి చెందిన యాదవులు గత కొన్ని వేల సంవత్సరాల క్రితం రాజులుగా, రాజ్యాధిపతులుగా చంద్రవంశ చక్రవర్తులుగా రాజ్యాలనే లేనటువంటి నీతికి నిజాయితీకి మారుపేరుగా ఒక బ్రాండ్ ఇమేజ్ ని సంపాదించుకున్నటువంటి వ్యక్తులు క్రమ క్రమంగా రాజ్యాధికారాన్ని కోల్పోయి ఇప్పుడున్న రాజకీయాలకు, రాజకీయ నేతలకు సలహాదారులుగా, సూత్రధారులుగా, రెండవ స్థాయి లీడర్లుగా మిగిలిపోయినటువంటి యాదవులు రాబోయే రోజుల్లో గత తరతరాల చరిత్రను పునికి పుచ్చుకొని కిందిస్థాయి వార్డు మెంబర్ల నుండి రాష్ట్రంలో అత్యున్నతమైన స్థాయి ముఖ్యమంత్రి వరకు యాదవ బిడ్డలు ఎదగాలని వారు అన్నారు. అటువంటి స్థాయికి ఎదగాలంటే గ్రామస్థాయి నుండి యాదవులను చైతన్యవంతం చేస్తూ మన చరిత్రను గ్రామాల్లో ఉన్నటువంటి ప్రతి వ్యక్తికి చేరదీస్తూ రాష్ట్రంలో ఉన్న యాదవులందరినీ చైతన్యవంతం చేసే విధంగా యాదవ హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని తెలిపారు. యాదవుల్ని చైతన్యవంతులుగా చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో యాదవ హక్కుల పోరాట సమితిని బలోపేతం చేసేందుకు యాదవ హక్కుల పోరాట సమితి సంఘాన్ని రాష్ట్రంలో నలుమూలల బలోపేతం చేస్తూ యాదవ సమాజాన్ని అభివృద్ధి చేసే దిశలో భాగంగా అటువంటి నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకునే విధంగా ముందుకెళ్లాలని యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఊడుగుల ఐలేష్ యాదవ్ కు బాధ్యతలు అప్పగిస్తూ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొండా వెంకన్న యాదవ్ ని నియమించారు.వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన ఐలేష్ యాదవ్ కొండా వెంకన్న యాదవ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన ఐలేష్ యాదవ్ మాట్లాడుతూ నా పైనమ్మకంతో, నాకు ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ యాదవ హక్కుల పోరాట సమితి ఫౌండర్%ఽ% అధ్యక్షులు తండా ఉపేంద్ర యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో యాదవ సమాజాన్ని రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చేసే దిశగా నా వంతుగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలోని యాదవ జాతిని మొత్తం ఏకం చేసి రాజ్యాధికారం వైపు అడుగులేసే దిశగా పయనిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాదవులు ఆవుల సురేష్ యాదవ్, గుండాల ఐలయ్య యాదవ్, బొల్లు వీరన్న యాదవ్, బెల్లి సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కారం

**- సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ట్రాన్సఫార్మర్ ఏర్పాటు**



మరిపెడ,మార్చి 28,మేజర్ న్యూస్(సూర్య):విద్యుత్ లోవోల్టేజీ సమస్యను పరిష్కరించి నట్లు మరిపెడ ఏ ఈ పావని తెలిపారు.మరిపెడ పట్టణం లోని రామవిలాస్ గల్లీ లో మోడల్ స్కూల్ సమీపంలో లోవోల్టేజీ సమస్య తో ప్రజలు ఇబ్బందులు పడు తుండడం తో సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 100 కెవి ట్రాన్సఫార్మర్ ను విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమం ఎస్ ఎల్ఐ ఉమా మహేశ్వరావు,లైన్ ఇన్స్పెక్టర్ లు యాకుబ్ లైన్ మెన్ లు మాలు నాయక్,బికోజీ, కట్టర్ల సురేష్,రవి,కాలని వాసులు పాల్గొన్నారు.

# 513 కేజీ 176 గ్రాముల గంజాయి దహనం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 28,మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల రూపాయలు (1,28,29,400/-) విలువైన 513 కేజీ 176 గ్రాముల గంజాయిని మహబూబాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు.కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మరియు మాధకాద్రవ్యాల నిరోధక శాఖ ఆదేశాలమేరకు డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యుల సమక్షంలో గంజాయి దహనం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ గంద్రతి మోహన్,టౌన్ డిఎస్పీ తిరుపతి రావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, గూడూరు సీఐ సూర్య ప్రకాష్, మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్,మరిపెడ సీఐ రాజకుమార్, అధికారులు పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా పోలీసులు గత కొంతకాలంగా చేపట్టిన విస్తృత తనిఖీల్లో పట్టుపడి 9 కేసులలో స్వాధీనం చేసుకున్న గంజాయిని జిల్లా మద్దకద్వావ్యాల నిరోధక చట్టం నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూమహబూబాబాద్ జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలను నిరోధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని,యువతను డ్రగ్స్ మాయలోకి దూరనీయకుండా అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఎవరైనా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం గురించి సమాచారం అందిస్తే ఆ వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మహారాష్ట్రకు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తుంది

కాజీపేట మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాల్లో మహారాష్ట్ర కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా సంచరిస్తున్నట్లుగా పక్క సమాచారం ఉన్నందున కాజీపేట పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానస్పదముగా కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని, కాలనీలలో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను పనిచేస్తే విధంగా చూసుకోవాలని, గుంపులుగా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని లేదా కాజీపేట పోలీస్ స్టేషన్ 8712685008 లేదా 8712685122 నెంబర్ కు ఫోన్ చేసి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాజీపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ప్రజలను కోరారు.



# నిధులు లేక నిలిచిన పనులు

### అసంపూర్తిగా మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణం

భీమదేవరపల్లి, మార్చి 28(మేజర్ న్యూస్ సూర్య):బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణం నిధులు లేక నిలిచిపోయింది. మహిళలు సమావేశాలను ఏర్పాటు చేసుకునేందుకు గత ప్రభుత్వం భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలో సి డి పి నిధుల నుంచి రూ.5 లక్షల వ్యయంతో 2023 ఏప్రిల్ లో అప్పటి ఎమ్మెల్యే సతీష్ కుమార్ చేతుల మీదుగా మహిళ కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పిల్లర్లు, స్లాబ్ కే పనులు పరిమితమయ్యాయి. దీంతో భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ మేరకు గ్రామానికి చెందిన మహిళలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వల్లెపు మహేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఇటీవల కలిసి మహిళా కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు నిధులు కేటాయించేలా ప్రతిపాదనలు పంపిస్తే పనులు పూర్తయ్యే అవకాశాలున్నాయి.



## అనారోగ్యంతో తాపి మేస్త్రి మృతి



దంతాలపల్లి,మార్చి 20(సూర్య న్యూస్ ):మండలం లోని వేములపల్లి గ్రామానికి చెందిన తాపి మేస్త్రి గుమ్మడివెల్లి లింగయ్య,(64) శుక్రవారం అనుకోకుండా అనారోగ్యం గురి కావడంతో కుటుంబ సభ్యులు108 వాహనములో దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగింది, అనంతరం వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి వైద్యం అందుస్తుండగా, షుగర్ పూర్తిగా తగ్గి ,గాలి తీసుకువాడం ఇబ్బంది పడుతూ వెంటిలేషన్ పెట్టి సి పి ఆర్ చేసి నప్పటికి చికిత్స పొందుతు మృతి చెందాడు,మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు

## హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు



దేవరుప్పుల మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య)దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామాని చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి గులాం రసూల్ మాజీ ఎంపిటిసి మహ్మద్ జాకీర్ హుస్సేన్ కామారెడ్డిగూడెం వారి నివాసంలో రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు మహ్మద్ జాకీర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు దేవరుప్పుల మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలు విడిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీక ఇఫ్తార్ విందు అని హిందూ ముస్లింలంతా సోదర భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మత గురువు ఇనయత్ రసూల్ మహమ్మద్ గనిమియ జాకీర్ రసూల్ షబ్బీర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓడపల్లి పుల్లయ్య మండల ఎస్సీ ఎస్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్యా సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు నాయకులు బోనగిరి యాకస్వామి రెడ్డిరాజుల రమేష్ దావేర అనిల్ కడబోయిన వెంకన్న గుగులోత్ రాజేందర్ కుర్నాల రవి బానోత్ రామచంద్రు ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ మూడ శంకర్ వీరన్న ఎస్టీ సెల్ మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ నరేందర్ మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గానుపాక ప్రదీప్ కంటరి నర్సింగరావు చింత నిఖిల్ చింత వెంకన్న చింత యాదగిరి చింత ఎల్లయ్య చింత ఉమేష్ చింటూ లక్ష్మణ్ ముస్లీం మత పెద్దలు పార్టీ నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కురవి సీరోల్ మార్చి 28,మేజర్ న్యూస్ (సూర్య ):సిరోల్ మండలం లోని ఉప్పరిగూడెం 33/11కె వి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు నేడు ఉదయం 9గంటల నుండి ఉదయం 11 గంటల వరకు విద్యుత్సరఫరాలో అంతరాయం కలుగనుందని విద్యుత్ శాఖ కురవి ఏడిఈ రమేష్, సిరోల్ ఏఈ సునీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు సంయుక్తం గా మాట్లాడుతూ ఉప్పరిగూడెం సబ్ స్టేషన్లో అదనంగా 5 ఎంవిఏ ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేసి సబ్ స్టేషన్లలో మరమ్మతులు చేయనున్నారని తెలిపారు. సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం





## ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

దేవరుప్పుల మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం పేదల్లో ఆనందం నింపడానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని లకావత్ తండ, మాదాపురం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ, ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు, బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ఆరు గ్యారంటీల అమలుతో పాటు ఇందిరమ్మ గృహాలను పైలట్ గ్రామంలో మంజూరు చేయడం పట్ల ఆమె ప్రభుత్వం పనితీరుకు అభివృద్ధికి మరో రూపమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు టిపిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉప్పల సురేష్ బాబు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండి గులాం రసూల్ మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న నాయకులు తోటకూరి పాండుకృష్ణ రామచంద్రనాయక్ రెడ్డిరాజుల రమేష్ బోనగిరి యాకస్వామి దావెర అనిల్ కుమార్ శ్రీనివాస చారి దౌపాటి రవి జక్కుల గంగరాజు కూర్నాల రవి విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ సోషల్ మీడియా నాయకులు మాసంపల్లి సాత్విక్ పటేల్ లోడంగి అశోక్ గనుపాక ప్రదీప్ ఆయా గ్రామాల ముఖ్య నాయకులు పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందక ఎండిన పంటలను పరిశీలించిన బీజేపీ ప్రతినిధి బృందం



## రైతులకు నష్ట పరిహారంగా

## ఎకరాకు రూ.50 వేలు చెల్లించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## లేగ రాంమోహన్ రెడ్డి డిమాండ్

దేవరుప్పుల మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర ప్రభుత్వం అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగునీరు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రాంమోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఎండిన పంట పొలాలు పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 50 వేలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం గ్రామంలో సాగునీరు అందక ఎండిపోయిన పంటపోలాలను బీజేపీ ప్రతినిధి బృందం పరిశీలించించడం జరిగిందని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశశ్విని రెడ్డికి వ్యవసాయం మీద అవగాహన లేకపోవడం వల్ల నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో రైతులకు ఒక వైపు దేవాదుల మరోవైపు శ్రీరాం సాగర్ జలాలు ప్రధాన నీటి వనరులని ఎమ్మెల్యే అవగాహన రాహిత్యం వల్ల సరియైన సమయంలో సాగునీరు విడుదల చేయకపోవడం వల్ల పంటలు ఎండిపోయి నియోజకవర్గంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఏనాడూ రైతుల గురించి రైతుల సమస్యల గురించి మాట్లాడలేదన హెద్దేవా చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పంటలు ఎండిపోయిన రైతులకు ఎమ్మెల్యే తమ సొంత డబ్బులు చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోయిన తరువాత నీరు విడుదల చేయడం సిగ్గు చేటు అని రైతులకు న్యాయం చేసే వరకు బీజేపీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జిల్లా నాయకులు భాగాల నవీన్ రెడ్డి పల్లె కుమార్ కొడకండ్ల మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్ ధరావత్ శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ మండల నర్సింహ చారి నూకల నవీన్ బస్వ భాస్కర్ అయిలయ్యి అన్వేష్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ తో స్నేహ సంబంధాలు మెరుగు

## - పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్

దేవరుప్పుల మార్చి 28 మేజర్ న్యూస్ (సూర్య): ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ అన్నారు. శుక్రవారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు మహ్మద్ జాకీర్ హుస్సేన్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దావత్-ఏ-ఇఫ్తార్ విందులో దేవరుప్పుల పిఏసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ పాల్గొని ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలు విడిపించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత గురువు ఇనయత్ రసూల్ మహమ్మద్ గనిమియ జాకీర్ రసూల్ షబ్బీర్ రబ్బానీ ఖాజా నసీరుద్దీన్ మౌలానా యూసఫ్ పాషా జహీర్ ఇస్మాయిల్ యాకూబ్ పాషా అజిత్ పాషా రాజ్ మహమ్మద్ రహీమ్ పాషా హుసేన్ ముస్లిం సోదరులు నియోజక వర్గ యూత్ ఉపాధ్యక్షుడు ఉప్పుల సాయి ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమనర్సయ్య మహేందర్ ఉమేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

